# మనసు పలికె

కథలు



భీమరాజు వెంకటరమణ

# మనసు పలికె

( కథా సంపుటి )

భీమరాజు వెంకటరమణ

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**MANASU PALIKE**

*Short Stories*

by **Bhimaraju Venkataramana**

Cell : 9849239945

E-mail: ramanabhimaraju@yahoo.co.in

© Writer

Cover Painting : Javed

First Edition : December 2011

For Copies : Palapitta Books
16-11-20/6/1/1
403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
palapittabooks@gmail.com
Phone: 040-27678430

Printed at : Vipla Computer Services
(Designers & Multicolour Offset Printers)
Nallakunta, Hyderabad - 500 044
Ph: 040-27677078, 27676910
viplavision@gmail.com

Price : ₹ 50
$ 5

# ఒకమాట

**జీ**వితంలోని బహుళ పార్శ్వాల్ని గమనిస్తూ కథలు రాస్తున్న రచయిత భీమరాజు వెంకటరమణ. మనిషి జీవనయానం సాఫీగా సాగదు. ఎగుడుదిగుళ్ళు ఉంటాయి. వైరుధ్యాలుంటాయి. ప్రతి మనిషిలో అనేక ముఖాలు కనిపిస్తాయి. ప్రతివారిని అనుభవాలు రాటు దేలుస్తాయి. ఎన్నెన్నో సంఘటనలతో ముడిపడి జీవితం సాగిపోతుంటుంది. ఆ సంఘటనలకు సంబంధించిన శకలాల్ని ఇతివృత్తాలుగా చేసుకొని కథలు రాస్తున్న రచయిత వెంకటరమణ. చిన్న చిన్న సంఘటనల్ని కథలుగా మలచడంలో వారు చూపిన ప్రతిభ విశేషమైంది. సంభాషణల ద్వారా కథని రక్తి కట్టించడం వారి శైలిలోని సుగుణం. కనువిప్పు కలిగించే కథనరీతి కథల్లో కనిపిస్తుంది. మానవ సంబంధాలు ప్రత్యేకించి స్త్రీ పురుష సంబంధాల్లోని క్లిష్టతని చాలా సున్నితంగా చర్చించిన కథలున్నాయి. ఇవాళ్టి సందర్భంలో ప్రేమ పేరుతో పెడదారి పట్టకుండా నేర్పుతో వ్యవహరించడమెలానో యువతకు అన్యాపదేశంగా సూచించిన కథలు ఇందులో ఉన్నాయి. ఒక తీవ్రత నుంచి మరో తీవ్రతలోకి వెళ్ళరు రచయిత. ప్రబోధాలు చేయకుండానే ఆలోచింప జేయడం ఈ కథల్లోని మేలిమి అంశం. కథావస్తువుల్లో వైవిధ్యముంది. సమాజంలోని భిన్న పార్శ్వాల్ని చర్చకు పెట్టడం కనిపిస్తుంది. ఏ అంశాన్ని గురించి రాసినా ఆలోచనకు పదును పెట్టే లక్షణం చెప్పుకోదగింది. గ్లోబలైజేషన్ ప్రక్రియ మనుషుల జీవనసరళిలో అనేక మార్పులు తీసుకొచ్చింది. వాటిని ఎలా చూడాలో, ఏవిధంగా అవగాహన చేసుకోవాలో కొన్ని కథలు చెబుతాయి. ఇక్కడి నేలనీ, ఇక్కడి అవసరాలనీ దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాల్సి వుంటుంది. ఈ విషయాన్ని సీరియస్‌గా చర్చించిన ఈ కథలు రచయిత దృక్పథాన్ని తెలియజేస్తాయి. వర్తమాన సమాజంలోని కుటుంబ సంబంధాల్ని, మానవ సంబంధాల్ని చిత్రించిన ఈ కథలు చదవడం పాఠకునికి వైవిధ్యమైన అనుభవం.

భీమరాజు వెంకటరమణ రచించిన హాస్య కథల సంపుటి 'కుడి ఎడమైతే...'ని గత ఏడాది వెలువరించాం. దానిని పాఠకలోకం సాదరంగా ఆదరించింది. ఇప్పుడు వర్తమాన జీవన సంక్లిష్టతల్ని సంయమనంతో చర్చించిన ఈ కథల సంపుటిని సైతం పాఠకులు అంతే సహృదయతతో స్వీకరిస్తారని ఆశిస్తున్నాం.

**- పాలపిట్ట బుక్స్**

# రెండువైపులా పదునున్న రచయిత!

## అబ్బూరి ఛాయాదేవి

హాస్య కథారచయితగా 'కుడిఎడమైతే...' కథాసంపుటి ద్వారా పేరుపొందిన శ్రీ భీమరాజు వెంకటరమణ గంభీరంగా కూడా కథలు రాసి పాఠకులను ఆకట్టుకోగలరని ఈ కొత్త కథాసంపుటి నిరూపిస్తుంది. జీవితంలో ఎటువంటి తీవ్ర సమస్యలు ఎదురైనా, వాటివల్ల నిస్పృహ చెందకుండా, వాటిని కాస్త తేలిగ్గా తీసుకుని, వివేకవంతంగా ఆలోచిస్తే, జీవించడం సులభ సాధ్యం. సుఖప్రదం అవుతుందని సూచిస్తారు వెంకటరమణ ఈ సంపుటిలోని కథల ద్వారా.

కథారచనని ఆలస్యంగా ప్రారంభించినా, 'తాబేలూ, కుందేలూ' కథలో కుందేలు లాగ ముందుకి దూకుతున్న రచయిత వెంకట రమణ. కథలు రాయడం ప్రౌఢ వయస్సులో ప్రారంభించి, ప్రారంభంలోనే పరిణతిని ప్రదర్శించగలిగారు– కథావస్తువుల ఎంపికలోనూ, కథనంలోనూ. కొన్నిటిని క్లుప్తంగా, కొన్నిటిని విపులంగా, కొన్నిటిని నిదానంగా నడిపిస్తూ, కొన్నిటిని ఒంగోలు గిత్తల్లాగ పరుగెత్తిస్తూ రాశారు.

ఈ సంపుటిలో 16 కథలున్నాయి– 2007 నుంచి 2011 వరకూ అప్పుడప్పుడు వివిధ పత్రికలలో ప్రచురింపబడినవి. నిత్య వ్యవహారంలో రాతల్లోనూ, సంభాషణల్లోనూ మంచి తెలుగు భాష తరిగిపోతున్న ఈ రోజుల్లో, తెలుగు నుడికారాలను అలవోకగా వాడుతూ, తెలుగు సంస్కృతినీ, తెలుగు భాషలోని అందాన్నీ నిలబెడుతున్నారు వెంకట రమణ.

అమెరికాలో తెలుగువాళ్ళు కొందరు వేషభాషల్లో అక్కడి పాశ్చాత్య సంస్కృతిని ఒంట పట్టించుకుని ఎలాంటి వెర్రిపోకడలు పోతూంటారో 'పడమటిగాలి' అనే కథలో చూపించారు. అంతేకాదు. అటువంటి అమెరికా పెళ్ళికొడుకుని కాదని, మన సంప్రదాయాలను పాటించే ఇక్కడి ఆధునిక యువకుణ్ణి చేసుకుంటానని చెప్పి, పెద్దవాళ్ళకీ, చిన్నవాళ్ళకీ కనువిప్పు కలిగించేలా మాట్లాడుతుంది కథానాయిక. ఇది ఈ సంపుటిలోని మొదటి కథ.

ఇందులోని మరో కథ 'కలిమి– చెలిమి'. ఒకే ప్రాంతంలో పుట్టి పెరిగిన చిన్ననాటి స్నేహితులు కొందరు పెద్దయాక, పెద్ద హోదాల్లో స్థిరపడ్డాక, ఒక స్టార్ హోటల్లో కలుసుకున్నప్పుడు జరిగిన సంఘటన ద్వారా, స్నేహంలో 'కలిమిలేముల' ప్రసక్తి ఉండకూడదన్న నీతిని సోదాహరణంగా నిరూపించారు ఈ కథలో. అలాంటిదే, బాల్య స్నేహితుల పునస్సమాగమాన్ని చిత్రించిన 'సెంట్రల్ కేఫ్'. ఒంగోలులో పుట్టి పెరిగిన వాళ్ళకి ఒంగోలు మీదా, ఒంగోలుకి చెందిన తమ మిత్రుల మీదా ఉండే అభిమానాన్ని ఆహ్లాదకరంగా చిత్రించిన కథ ఇది. 'సెంట్రల్ కేఫ్' అనే హోటల్లో కలిసిన స్నేహితుల్లో ప్రముఖ రచయిత సలీం ఉండటం, స్వయంగా రచయిత వెంకట రమణ ఉత్తమ పురుషలో కథ చెప్పడం విశేషం. "అది సెంట్రల్ కేఫ్ మాత్రమే కాదు. మా మిత్రులందరికీ ఓ ఆత్మీయమైన 'కేరాఫ్' " అంటారు వెంకటరమణ.

ఈ రచయిత చిన్నప్పటి నుంచీ రాయకపోయినా, ఆ వయస్సు వాళ్ళు ప్రేమానుభవాలను– పెళ్ళికాకముందూ, పెళ్ళయిన కొత్తలో అయే అనుభవాలనూ, పొందే అనుభూతులనూ చిత్రిస్తూ సహజమైన సంభాషణలతో ఆసక్తికరంగా కథలు రాశారు. వైజాగ్‌లోని ఓ డిగ్రీ కళాశాలకి చెందిన విద్యార్థినులను తీసుకుని బస్సులో విహార యాత్రకి వెళ్ళిన ప్రిన్సిపాల్ మేడమ్, లావణ్య అనే అమ్మాయి నిరుత్సాహంగా, మౌనంగా ఉండటం గమనించి ప్రేమ వ్యహారంలో పడ్డావా అని అడుగుతుంది. ఆ అమ్మాయి ముక్తసరిగా తన సమస్య గురించి చెబుతుంది. తరవాత ఆ ప్రిన్సిపాల్ సరదాగా, తక్కిన విద్యార్థినులనందరినీ వాళ్ళ ప్రేమానుభవాలు చెప్పమని అడిగి, తన జీవితంలో, చదువుకుంటున్న రోజుల్లో జరిగిన ప్రేమ వ్యవహారం గురించి ఉత్కంఠభరితంగా చెబుతుంది. అందులో నలుగురు వ్యక్తులు. చివరికి ఏం జరిగిందో చెప్పాక, విద్యార్థినులను ఉద్దేశించి, ముఖ్యంగా లావణ్యకి పరోక్షంగా ధైర్యం చెబుతూ– మీ జీవితం విలువైనది, అందమైనది, ప్రేమ పేరుతో ఎవరూ మీ జీవితాన్ని పాడు చెయ్యనివ్వకండి– అని ఉద్బోధిస్తుంది. లావణ్యకి ఆత్మవిశ్వాసం కలుగుతుంది. ఈ రోజుల్లో సినిమాల్లో చూపిస్తున్న, సమాజంలో జరుగుతున్న 'టీనేజ్' ప్రేమ వ్యవహారాల సందర్భంలో, ఇటువంటి కథ యువతీ యువకులకు మార్గదర్శకంగా ఉంటుంది.

ఇంతేకాదు, ప్రేమ వ్యవహారాల్లో ఎదుటి వ్యక్తి మనస్సుని అర్థం చేసుకోవడం, తన మనస్సుని మార్చుకోవడం, లేదా అదుపులో పెట్టుకోవడం ఎంత అవసరమో సూచిస్తారు రచయిత ఇంకా కొన్ని ప్రేమ కథల్లో.

ఆర్థిక స్థాయిలో ఎక్కువ తారతమ్యాలు ఉన్నప్పుడు, పిల్లలు ప్రేమించుకుని పెళ్ళి చేసుకుంటామంటే, తల్లిదండ్రులు ఎలా మథన పడతారో- రెండు తరాల గురించి చెప్పిన కథ 'సశేషం'. ఇది తరతరాల కథ అనే భావం స్ఫురిస్తుంది కథా శీర్షికలో.

దాంపత్య సంబంధాల్లో కూడా ఇద్దరూ మనస్సుని అవగాహన చేసుకుని అదుపులో పెట్టుకుంటే ఎటువంటి సత్పరిణామం కలుగుతుందో చూపించిన కథ 'సంగమం'. (రచయిత మిత్రుడు సలీం రాసిన 'ఒంటరి శరీరం' కథకి స్పందనగా రాసిన కథ ఇది.)

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల మనోభావాల్ని అర్థం చేసుకోకపోవడం, వాళ్ళని పిల్లలు సరిగ్గా చూసుకోకపోవడం ఇప్పుడు సామాన్యమైపోతోంది. ముఖ్యంగా అమెరికాలో స్థిరపడిన కొందరు పిల్లల ప్రవర్తన. కొడుకు తండ్రి పట్ల ఎంత కఠోరంగా ఉండగలడో, అటువంటి పరిస్థితిలో తండ్రి ఎలా ప్రవర్తించవచ్చో చూపించే కథ '(అ)పుత్రస్య...'.

అనామకంగా చేసేదే అసలైన దానగుణం అని చెప్పే కథ 'కరుణాకరం'. దొరకని ఉద్యోగాల గురించి నిస్పృహ చెందుతూ నిరుద్యోగంతో బాధపడకుండా, ఎటువంటి స్థితిలో అయినా, ఎటువంటి వృత్తినైనా చేపట్టి ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవచ్చునని చెప్పే చిన్న కథ 'ఆ నలుగురు.'

నిత్య జీవితంలో కుటుంబ సంబంధాల్నీ, ఇతర మానవ సంబంధాల్నీ చిత్రిస్తూ ఇంతకుముందు హాస్య స్ఫోరకంగా కథలుగా రాసి, ఇప్పుడు ఇలా వైవిధ్యపూరితమైన కౌటుంబిక, సామాజిక అంశాల్ని తీసుకుని సందేశాత్మకంగా కథలు రాయడంలో కూడా అంతే సమర్థులని నిరూపించుకున్న భీమరాజు వెంకటరమణగారికి నా అభినందనలూ, శుభాకాంక్షలూ!

# కథాక్రమం


1. పడమటి గాలి ........................................ 13
2. ఆ నలుగురు ........................................ 23
3. మన(సే) శత్రువు ........................................ 28
4. అరుణ కిరణం ........................................ 32
5. సంగమం ........................................ 36
6. మనసు పలికె... ........................................ 40
7. కరుణాకరం ........................................ 44
8. మనసు పిలిచె ........................................ 48
9. గుండె చప్పుడు ........................................ 53
10. మోహనరాగం ........................................ 59
11. సెంట్రల్ కేఫ్ ........................................ 63
12. లవ్ మి లావణ్యా! ........................................ 68
13. (అ)పుత్రస్య... ........................................ 77
14 సశేషం ........................................ 84
15. కలిమి- చెలిమి ........................................ 91
16. వీడిన మబ్బు ........................................ 99

# పడమటి గాలి

నట్టింట్లో ఉయ్యాల బల్ల మీద శేషతల్పశాయి భంగిమలో పడుకొని రాఘవశర్మ పాడటం మొదలుపెట్టాడు. "నానాటి బతుకు నాటకము" అని. వంటింట్లో నుంచి బయటకు చూస్తూ భార్య మంగతాయారు "పొద్దున్నే ఆ పాట మొదలుపెట్టారు, హాయిగా ఉయ్యాల బల్లమీద ఊగుతూ ఆ వైరాగ్యం పాట ఏమిటి?" అడిగింది. "ఆ పాటలో ఎంత కటిక సత్యము ఉన్నదే తాయారు? అంతా నాటకమే కదా! అందరూ యథాశక్తి నటిస్తూనే ఉన్నారు" అన్నాడు.

"ఇప్పుడు ఎవరి నటన గురించి ఆ పాట?" అడిగింది. "ఇంకెవరు నీ గురించే" అన్నాడు.

"నా గురించా? నేనేమి నటించాను?" ఆశ్చర్యంగా అడిగింది.

"నటన కాక మరేమిటి? కాఫీ అడిగి ఎంతసేపు అయింది? వినపడనట్లు నటిస్తూ ఎంత చాకచక్యంగా నా ముందు నుంచే తిరుగుతూ నీ పని నీవు చేసుకుంటూ పోతున్నావు?" అన్నాడు.

"ఓహో అదా! నేను మీకు కాఫీ ఇవ్వదలచుకోలేదు. అందుకే పట్టించుకోలేదు. గంట పది కూడా కాలేదు ఇప్పటికి మూడు కాఫీలు తాగారు. ఇలా అయితే బియ్యంతోపాటు కాఫీపొడి, పంచదార కూడా బస్తాలు వేయించుకోవాలి" అన్నది నవ్వుతూ.

"భలే ఆలోచన చెప్పావోయ్! వాటితోపాటు ఒక మంచి పాడిగేదెను కూడా కొంటే, చిక్కటి పాలతో ఫిల్టర్ కాఫీ చేసుకొని తాగితే ఉంటుంది! ఓహో! స్వర్గం అంటే అదే కదా పిచ్చిదానా?" అన్నాడు చేతులు పైకెత్తి చూపుతూ.

"అలాగా! అయితే అన్నం పెట్టకుండా రోజంతా కాఫీలే ఇస్తాను తాగి ఆ స్వర్గ సుఖమేదో బాగా అనుభవించండి" అన్నది వ్యంగ్యంగా.

"ఆ పని మాత్రం చేయవాకవేవ్! స్వర్గసుఖం సంగతి అటుంచి ఏకంగా స్వర్గస్తుణ్ణే అయిపోతా" అన్నాడు పెద్దగా నవ్వుతూ. అంతలో తలుపు కొట్టిన చప్పుడు.

రాఘవశర్మ తలుపు తీసేసరికి ఇద్దరు దంపతులు నిలబడి ఉన్నారు. "మీరు?" అన్నాడు రాఘవశర్మ గుర్తించటానికి ప్రయత్నిస్తూ, "మేము ఎవరో గుర్తుపట్టలేదా? సరే! ప్రయత్నించు!" అంటూ అతను భార్యతో కూడా లోపలికి వచ్చి కూర్చున్నాడు. వాళ్ళెదురుగా వచ్చి కూర్చొని పరిశీలనగా చూస్తున్నాడు రాఘవశర్మ. వంటింట్లో నుంచి వచ్చి తాయారు కూడా భర్త ప్రక్కన నిలబడి చూస్తున్నది.

రాఘవశర్మ ఊహిస్తున్నాడు "ఈయన ఎవరై ఉంటాడు? ఎవరి కోసమో జాగ్రత్తగా కుట్టిన కోటు ఈయన వేసుకొని వచ్చినట్లున్నాడు. కోటు తీసేస్తే అసలు లోపల మనిషి ఉన్నాడా అనే శరీర దారుఢ్యం, కోటుపైన నిలబెట్టిన ఎండు కొబ్బరిబొండంలా తల, గట్టిగా ఫాను స్పీడు పెంచితే నాలుగు గోడలకు గుద్దుకొని నేల కరుచుకొనేంతటి బలశాలి. భార్య ప్రక్కన కూర్చున్న వాలకం చూస్తుంటే ఆమెదే ఇంట్లో పైచేయి అనే నమ్మకం. ఇంతకీ ఇతగాడు ఎవరు? అని.

ఇక తాయారు అనుకుంటున్నది "ఈమె ఎవరు? స్వదేశీ వనితా? విదేశీనా? ఆ తలకు వేసిన రంగు తమాషాగా ఉందే! చెవిలో ఏమిటి? చెమిటి విషనా? వింతగా కనపడుతున్నారు, ఎవరై ఉంటారు?" అని.

"ఏమిటి మమ్మల్ని ఇంకా గుర్తుపట్టలేదా?" అడిగాడు అతడు. "లేదు గొంతు మాత్రం పరిచితమైనట్లు ఉన్నది కానీ" అని నీళ్ళు నములుతున్నాడు రాఘవశర్మ. కళ్ళజోడు తీసి "నేనురా! రాఘవా! గణపతిశాస్త్రిని, ఈమె నా భార్య లలిత" అన్నాడు అతను.

"ఒరే గణపతి నువ్వట్రా! పోల్చుకోలేకపోయాను. శుభ్రంగా పంచకట్టు, లాల్చీ, నుదురు మీద విభూదిరేఖలతో ముచ్చటగా ఉండేవాడివి ఏమిటిరాఈ అవతారం? మనం కలిసి కొన్ని నెలలేగా అయింది. అంతలోనే ఎంత మార్పు?" ఆశ్చర్యంగా అడిగాడు రాఘవశర్మ.

"మావాడు అమెరికాలో ఉంటున్నాడు తెలుసుగా! మమ్మల్నీ అక్కడకు రమ్మంటున్నాడు. అందుకే అక్కడి పరిస్థితులకు తగ్గట్లు తయారవ్వాలనే ఈ ప్రాక్టీసు" అన్నాడు డంబాలు కొడుతూ. మరి మీ ఆవిడ జుట్టు అలా అయిపోయిందేమిటి? వినికిడి ఏమైనా తగ్గిందా? పాపం చెమిటి మిషను పెట్టారు?" అడిగాడు కాస్త జాలిగా.

"ఒరే! ఒరే! నీ సందేహం బంగారంగాను, మా ఆవిడ తలకు రంగు వేసిందిరా! నల్లరంగు ఫ్యాషన్ కాదని రాగి రంగు వేసింది. కాస్త ఎక్కువైంది అంతే. ఇకపోతే అది చెమిటి మిషను కాదు. దాన్ని ఐపాడ్ అంటారు. మావాడు అమెరికా నుండి పంపాడు. బోలెడన్ని పాటలు రికార్డు చేసికొని వినొచ్చు" అన్నాడు గణపతిశాస్త్రి ఇంకాస్త ఫోజుకొడుతూ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=994**

* * *